06ATP27_06ATP27.qxd 07-02-2025 PM 10:24 Page 1



## వైభవంగా శ్రీ కెంచమాంబ దేవి విగ్రహ ప్రతిష్టాపన

### పాల్గొన్న శ్రీహనుమంతనాథస్వామిజీ

అమరాపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



కేంచమాంబ దేవి దృశ్యం,కళసస్థాపన దృశ్యం

మండల పరిధిలో గౌడనకుంట గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేన హళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద జాత్ర ఉత్సవాలలో శుక్రవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన, బైరదేవర దేవాలయ ఉద్ఘాటన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఎలెరాంపురంహనుమంతనాథస్వామిజీ ముఖ్య అతిథిగా పాల్గొని కళస స్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ దైవకార్యాలు చేపట్టడం ద్వారా గ్రామాల్లో ప్రజలుప్రశాంతంగా ఉండే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలోభాగంగా పురోహితులు దీక్ష హోమం కలసస్థాపన మహామంగళహారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా కేంచామాంబ దేవికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేంచమాంబ దేవి దేవస్థాన సేవా సమితి అధ్యక్షులు అమరాపురం లింగరాజు, ఉపాధ్యక్షులు మద్దనకుంట జె. మంజునాథ్, కార్యదర్శి తమ్మడేపల్లి ఈర సంయుక్త కార్యదర్శి గౌడనకుంట నారాయణ రెడ్డి, ట్రెజరర్ గౌడనకుంట లింగన్న, మరియు దేవాలయ సభ్యులుఈశ్వరప్ప,నింగణ్ణ, సిద్దప్ప, ఈరలింగప్ప, శివానందప్ప, దేవరాజు, అమరాపురం గోపినాథ్ ,అమరాపురం యంజారప్ప, అమరాపురం రఘు, ఈరలింగప్ప తదితరులు పాల్గొన్నారు.ఈనె ల10నసోమవారం జల దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## నేడు మాగోడు రంగనాథస్వామి జలది ఉత్సవం

అగళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అగళి మండలానికి సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా శిర తాలూకా మాగోడు రంగనాథస్వామి జలది ఉత్సవం 8వ తేది శనివారం ప్రారంభమవుతుంది. 10వ తేదిన పెద్ద ఎత్తున రథోత్సవం జరుగుతుంది. మాగోడు రంగనాథస్వామి రథంపై భక్తులు పూల హారాలను, అరటిపళ్లను చల్లడం ఆనవాయితీ. అనుకున్న పనులు సజావుగా జరగాలంటే జలది, రథోత్సవానికి హాజరై పూలదండలు వేస్తే అనుకున్న పనులు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. స్వామి రథంపై తూకం రూపంలో వివిధ రకాల పూలను వేయడం భక్తుల ఆనవాయితీ.

## చిన్నారులకు నులిపురుగుల నివారణకు మందు పంపిణీ

### - మందులు పంపిణీ చేసిన జడ్పిటిసి ఉమేష్

అగళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



మందులు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి ఉమేష్

పిల్లల కడుపులోని నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను జడ్పిటిసి ఉమేష్ శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేయడానికి ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లచే ముందుగా పంపిణీ ప్రారంభించారు. సోమవారం చిన్నారులకు ఈ మాత్రలను పంపిణీ చేస్తారు. మండలంలోని ప్రతి పాఠశాల, ప్రైవేట్ పాఠశాలలకు కూడా ఈ మాత్రలను ఇప్పటికే ఆయా పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ మాత్రలను ఒకటి నుంచి రెండు సంవత్సరాల వయస్సుగల పిల్లలకు ఆల్బెండజోల్ అరమాత్ర, 2 సంవత్సరాలు పైబడిన వారికి ఒక మాత్రను వేయాలని డాక్టర్ శివానంద, డా.గాయత్రి తెలిపారు. ఈ మాత్రల పంపిణీ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు లక్ష్మిదేవి, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అమరాపురంలో మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

అమరాపురం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



భూమి పూజ దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం బస్టాండ్ ఆవరణంలో మహర్షి వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం వాల్మీకి సోదరులు భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వాల్మీకి సోదరులు మరియు కుల బంధువులు విచ్చేసి భూమి పూజను శాస్త్రక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి సమాజానికి చెందిన అన్ని రాజకీయపార్టీలలో వున్న ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## ఈనెల 12 వరకు బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు. ఎంపీడీవో సాయి మనోహర్

ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 12 వరకు గడువు పెంచడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ రుణాలకొరకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం ఈనెల 12వరకు పొడిగింపుతో అప్పటి వరకు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన వారందరూ గడువు లోపు దరఖాస్తులు అందజేయగలరని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు తో సహ వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో రుణాలు మంజూరు చేస్తూ యూనిట్లకు అనుమతి కలదని తెలిపారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందజేసే ఆర్థిక చేయూతను వినియోగించుకునే లబ్ధిదారుల్లో చైతన్యం కలిగిస్తామని తక్షణమే యూనిట్లు మంజూరయ్యేలా చూస్తామని తెలిపారు. కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాల మంజూరులో ఆలస్యం చోటు చేసుకోకుండా తాహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది సహకరించేందుకు అందుబాటులో ఉంటారని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 11 నుంచి అంగన్ వాడీ ఇంటర్వ్యూలు

### ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీ సుధా వరలక్ష్మి

సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

అర్హులైన అభ్యర్థులకు ఆయా డివిజన్ కేంద్రాలలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుంది అని అర్హులైన అభ్యర్థులందరూ హాజరు కావాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారినీ సుధా వరలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.జిల్లాలో వివిధ అంగనవాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగనవాడి కార్యకర్త, మినీ అంగన్వాడి కార్యకర్త, మరియు ఇంటర్వ్యూలుగా ఉన్న ఉద్యోగముల కొరకు నియమాకపు నోటిఫికేషన్ విడుదల చేయడం అర్హులైన అభ్యర్థులనుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగినది.11 సిడిపి ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టులకు 309 దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. వివిధ కారణాల వలన 116 దరఖాస్తులను తిరస్కరించడం జరిగింది.193 అభ్యర్థులకు ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆయా రెవెన్యూ డివిజనల్ ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడుననీ మహిళా అభ్యర్థులందరూ ఇంటర్వ్యూలు హాజరుకావాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్ట్ వివరములు 10 అంగనవాడి కార్యకర్త6 మినీ అంగన్వాడీ కార్యకర్త64 సహాయకులు పై ప్రకటనలో తెలిపారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

### - శివరాత్రి బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోండి. ఎస్పి రత్న

తాడిమర్రి ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త)



ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న ఎస్పి వి.రత్న, డి.ఎస్.పి హేమంత్ కుమార్.

బత్తలపల్లి, ముదిగుబ్బ, తాడిమర్రి పోలీస్ స్టేషన్ల సందర్శన నిమిత్తం ఎస్పీ రత్న గారు రావడం జరిగింది. మరియు ఫిబ్రవరి 25 ,26వ తేదీలలో నిర్వహిం చనున్న శ్రీ కాటి కోటేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్స వాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఉత్సవాల సందర్భంగా గొడవలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న గారు హెచ్చరించారు. శుక్రవారం శ్రీ కాటి కోటేశ్వర క్షేత్రాన్ని సందర్శించిన ఎస్పీ రత్న ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో ప్రత్యేకసమావేశం ఏర్పాటుచేసి బ్రహ్మోత్సవాలఏర్పాట్లపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ ఉత్సవాల్లో కక్షలు కార్పన్యాలకు తావు ఇవ్వకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. గతంలో స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా చిల్ల ,జానగాని, అంకె, కులాల వారిమధ్య గొడవలవల్ల ఉత్సవాలకు ఆటంకాలు ఎదురయ్యాయని ఇప్పుడు అలా జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి హేమంత్ కుమార్ సీఐ శ్యామ్ రావు, ఎస్ బి ఎస్సై ప్రదీప్ కుమార్, తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాదులు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమము



డ్రై డే ఫ్రైడే, అసంక్రమిత వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సత్య సాయి జిల్లా వైద్యము ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

అసంక్రమిత వ్యాధులు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమము లో బాగంగా పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిది లోని పెదపల్లి గ్రామంలో శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న ఆద్వర్యములో అసంక్రమిక్త వ్యాధులు, ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల జాగ్రత్తలు పాటించాలని, అశ్రద్ధ చేయరాదని, మంచి అలవాట్లు, ఆరోగ్య కరమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య కరమైన జీవనము సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమంలో అందించు సేవలు విలువలతో కూడి అందుబాటులో ఉంటుందని తెలిపారు. అంగన్ వాడి కేంద్రమునందు పిల్లలకు, ప్రాథమి పాఠశాలలో పిల్లలకు ఇచ్చు పౌష్టిక ఆహారము , ఆరోగ్యము గురించి విచారించారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, రమణయ్య, ఆరోగ్య కార్యకర్తలు శివ,రాధ, సుస్మిత, ఆశా కార్యకర్తలు పద్మావతి, వాణిబాయి 104 సిబ్బంది అరుణ్, మోహన్ పాల్గొన్నారు.

## విద్యార్థులు టెన్త్ లో ఉత్తమ ఫలితాలు సాధనకు శ్రమించండి..!



సమావేశంలో మాట్లాడుతున్న డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్మల జ్యోతి

మడకశిర టౌన్ జనవరి 7 ప్రభాతవార్త ,

విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదివి వచ్చే నెలలో జరగనున్న టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నిర్మల జ్యోతి తెలిపారు, శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఎస్ వై టి ఆర్ డిగ్రీ కళాశాలలో పెనుగొండ డివిజన్ ఉన్నటువంటి బీసీ హాస్టల్ లలో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ హాస్టల్ అధికారిణి నిర్మల జ్యోతి మాట్లాడుతూ: విద్యార్థులు 10 వ తరగతి పరీక్షలలో ఏమాత్రం టెన్షన్ భయంపడకుండా పక్కా ప్రణాళికతో చదువుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించడానికి వీలుంటుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టెన్త్ విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ మంచి ఫలితాలు సాధనకు 100 రోజులు ప్రత్యేక శిక్షణ తరగతులను పాఠశాలల్లో నిర్వహిస్తుందని తెలిపారు.సమయం సమీపిస్తుండడంతో విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సాధించి 100ఉత్తీర్ణతసాధనకు శ్రమించాలన్నారు.ఇందుకు హాస్టల్లో వార్డెన్లు కూడా విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనంతరం వివిధ అంశాలపై విద్యార్థులకు మాస్టర్ ట్రైనర్లు క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా పట్టుదలతో చదివి పదవ తరగతి పరీక్షలలో తమ ప్రతిభను కనబరిచాలన్నారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు ప్యాడ్లు, అధికారులు అందజేశారు, ఈ కార్యక్రమంలో క్రియేటివ్ కృష్ణ మోటివేటర్, ఈ బీసీ డబ్ల్యూ ఓ గంగాధర్, హిందూపురం ఏ బి సి డబ్ల్యూ ఓ సుబ్బరాయుడు, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, పెనుగొండ డివిజన్ వార్డెన్లు, ఉపాధ్యాయులు .విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంజెపి కళాశాల 8వ వార్షికోత్సవం

గుడిబండ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:



ఎంఈఓ ను సన్మానిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే కళాశాల 8వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ ఎంజెపి కళాశాలను గుడిబండ మండల కేంద్రంలో ఏర్పాటు చేయడానికి విశేషంగా కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎంఈఓ గంగప్పను ఘనంగా సన్మానించారు.తదనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ క్రమంలో ఎం జె పి కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కళాశాలకు కూలింగ్ ఫ్రిడ్జ్, డ్రంసెట్, మిక్సీ లను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కృష్ణమూర్తి తెదేపా నాయకులు లాయర్ శివకుమార్,భీమరాజు, కళాశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేడు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యక్తి గత కార్యదర్శి ముద్దుపాటి లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమం చేపట్టనున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని కోరారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బాధితులకు న్యాయం జరుగుతుందనే భరోసాను పోలీసులు కల్పించాలి

### పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రత్న



బత్తలపల్లి పోలీస్ స్టేషన్లో మహిళ హెల్ప్ డెస్క్ ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

బత్తలపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కల్పించినప్పుడే పోలీసులపై నమ్మకం ఏర్పడుతుందని జిల్లా ఎస్పీ రత్న పోలీస్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రత్న సాధారణ తనిఖీ నిర్వహించారు. స్టేషన్లోకి అడుగిడుగానే పోలీస్ సిబ్బంది చేసిన గౌరవ వందనాన్ని ఎస్పీ స్వీకరించారు. అనంతరం మహిళ హెల్ప్ డెస్క్ ను ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ తో కలిసి ఎస్పీ రత్న పరిశీలించారు. మహిళా కానిస్టేబుల్ లలితతో మహిళా హెల్ప్ డెస్క్ నిర్వహణపై ఆరా తీశారు.మహిళలు నిర్భయంగా మహిళా హెల్ప్ డెస్క్ లో తమ సమస్యలను చెప్పుకోవడానికి బత్తలపల్లి స్టేషన్లో ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడం పట్ల అభినందిస్తూ డెస్క్ లో ఉన్న మహిళా కానిస్టేబుల్తో కలసి ఎస్పీ ఫోటో తీసుకోవడం విశేషం.అటు తర్వాత పోలీస్ స్టేషన్లో స్టేషన్ రైటరు,ఫిమేల్ లాకప్, మేల్ లాకప్,పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీస్ సర్కిల్ ఆఫీస్ ను పరిశీలించి సర్కిల్ ఆఫీస్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల రూరల్ సీఐ ప్రభాకర్ను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. బాధితులు న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వచ్చినప్పుడు వారి సమస్యలను తెలుసుకుని న్యాయం చేస్తారనే భరోసా బాధితులలో కల్పించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఎస్పి రత్న మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా బత్తలపల్లి, పోలీస్ స్టేషన్,సర్కిల్ కార్యాలయాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎస్పీతోపాటు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్,రూరల్ సిఐ ప్రభాకర్,బత్తలపల్లి,పోతుకుంట ఎస్ఐలు సోమశేఖర్, శ్రీనివాసులు,ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి,స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ శంకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షులుగా ఈడిగ ప్రసాద్, రూరల్ అధ్యక్షులుగా గోల్ల ఎర్రిస్వామిరెడ్డి

### -నియామకపు ఉత్తర్వులు వెలువరించిన వైఎస్సార్సీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఉరవకొండ పట్టణ అధ్యక్షులు ఈడిగ ప్రసాద్



రూరల్ మండల అధ్యక్షులు గోళ్ల ఎర్రిస్వామిరెడ్డి

వైఎస్సార్సీపీ ఉరవకొండ పట్టణ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన ఈడిగ ప్రసాద్ (ఎంపీటీసీ), రూరల్ మండల అధ్యక్షులుగా రాయంపల్లి గ్రామానికి చెందిన గోళ్ల ఎర్రిస్వామిరెడ్డి నియమితులయ్యా రు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నియామకపు ఉత్తర్వులు వెలువరించారు. పార్టీను క్షేత్రస్థాయి నుండి మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఇటీవలి కాలంలో పార్టీ, అనుబంధ సంఘాలకు నూతన బాధ్యులను నియమిస్తున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఈడిగ ప్రసాద్, గోళ్ల ఎర్రిస్వామిరెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ పార్టీ అదిష్టానం అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహించి అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీకు పూర్వ వైభవం తీసుకురావడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డికు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇంటింటి ప్రచారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### -ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి డి.దుర్గాకళ్యాణి



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి డి.దుర్గాకళ్యాణి

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

బాల్య వివాహాలవల్ల పిల్లలు, సమాజంపై పడే దుష్ప్రభావం తదితర అంశాలను తెలియజేసి ప్రారంభ దశలోనే వైకల్యాన్ని నివారించడానికి అవసరమైన వైద్యం అందించడానికి రెండు వారాలపాటు నిర్వహించే ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని పడక్బందీగా నిర్వహించి జయప్రదం చేయాలని ఉరవకొండ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జీ డి.దుర్గా కళ్యాణి సూచించారు. ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అధారిటీ ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక కోర్టులో శుక్రవారం సాయం త్రం ఇంటింటి ప్రచారానికి నియమించబడిన వైద్యులు, న్యాయవాదులు ఇతర శాఖల సిబ్బందితో జడ్జీ ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు విషయాలను వారికి వివరించారు. న్యాయవాదులు, పీఎల్ఎస్వీలు, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళా శిశుశాఖ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు తదితరులు ఇంటింటికీ వెళ్లి పిల్లల్లో ఏవైనా లోపాలు ఉంటే వాటిని గుర్తించి అందుబాటులోవున్న నివారణలను వివరించాలన్నారు. వైకల్యం రేటు యొక్క గురుత్వాకర్షణను తగ్గించడం, ప్రారంభ దశలోనే వైకల్యాన్ని నియంత్రించడం, బాల్య వివాహాలవల్ల పిల్లలు, సమాజంపై పడే దుష్ప్రభావాలను వివరించం, సదరమ్ పోర్టల్‌లో విభిన్న సామర్థ్యంగల వ్యక్తి, పిల్లల ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్లు, రాష్ట్రీయ కిషోర్ స్వాస్త్య కార్యక్రమం గూర్చి వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ వినీత, డాక్టర్ అనికేత్, డాక్టర్ పావని, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## రాణి లక్ష్మీ బాయి ఆత్మ రక్షణ పరిశీలన కార్యక్రమం.

### నిర్దేశిత కార్యకలాపాలు అమలకు కొరకు దరఖాస్తులు ఆహ్వానం

కొత్తచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త.

రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ పరిశీలనఆత్మ రక్షణ కార్యక్రమంలో భాగంగా అన్ని ప్రభుత్వ యాజమాన్యాలకు ప్రభుత్వ జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత, ఆదర్శ పాఠశాలల మున్సిపాలిటీ పాఠశాలలు, మరియు ఇతర పాఠశాలలలోని బాలికల విద్యార్థుల శిక్షణ నిర్దేశిత కార్యకలాపాలు అమలు కొరకు అర్హత గల ఏజెన్సీల నుంచి సంబంధిత ధ్రువపత్రములు జతపరచి పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు బుక్కపట్నం పాత డైట్ లో ఉన్న సమగ్ర శిక్ష కార్యాలయంలో అందజేయాలని అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి దేవరాజు ఓ ప్రకటనలో తెలిపారు మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 9985972599 లేదా deo sss.blogspot.com వెబ్సైట్ నందు వీక్షించండి

## వైభవంగా సునామ జకినీమాత ఉత్సవాలు

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



అమ్మవారికి గంగస్నానం చేస్తున్న దృశ్యం

అరెకటికల ఆరాధ్య దేవత శ్రీసునామ జకినీమాత, మల్కుకా జకినీమాత ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం వేకువజామున అమ్మవార్లకు పంచామృతాభిషేకాలు, సుగంధ ద్రవ్య పసుపు కుంకుమలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. భక్తులచే అమ్మవార్లకు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం వద్ద నుండి అమ్మవార్లకు గంగా స్నానం పూజా కార్యక్రమం సంబంధించిన కన్నామనులతో పూర్ణపాల కుంభాలతో మంగళవాయిద్యాలతో అమ్మవారి దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవార్లకు పాలాభిషేకం పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నర్విహించారు. అనంతరం సామూహిక ముత్తైదువుల పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవార్లకు మహా మంగళహారతి నిర్వహించారు. సాయంత్రం లక్ష దీపారాధన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మల్కారి ఆలూరు లక్ష్మణరావు, కార్మికుల అధ్యక్షులు సాయినాథ్, ప్రధాన కార్యదర్శి భాస్కరరావు, నాయకులు సుధాకర్‌రావు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పట్టణ అధ్యక్షునిగా ఎండిఆర్ ఖలీల్

గుంతకల్లు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఎండిఆర్ ఖలీల్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షునిగా ఎండిఆర్ ఖలీల్ ఎంపికైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖలీల్ 2011 నుండి 2023 వరకు వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా జనరల్ సెక్రటరీగా, 2014 నుండి 2019 వరకు స్టేట్ జనరల్ సెక్రటరీగా పనిచేశారు. 2020 నుండి 2024 వరకు గుంతకల్లు జెసిఎస్ కన్వీనర్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం వుంచి బాధ్యతలు అప్పజెప్పిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, సహకరించిన మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఉపాధి హామీ అధికారి పై దాడి...?

### - చెయ్యని పనులకు సంతకాలు చెయ్యనన్నందుకా...? - లేక నోటీసులు ఇచ్చినందుకా...?

ధర్మవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

అధికారం ఏ పార్టీ చేతిలో ఉన్నా... ఆ పార్టీ నాయకుల ఆగడాలు,అరాచకాలు ప్రస్తుత రోజుల్లో శృతిమించిపోతున్నాయి. అధికారం మా చేతిలో ఉంది...మేము చెప్పినదానికల్లా తలాడించాలి .. మాకు అడ్డే ఏమ్నిటటూ అధికార పార్టీ నాయకులు జులుం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు కాదు కూడదు అంటే చిన్న పాటి సమస్యను కూడా జీర్ణించుకోలేక విచక్షణా రహితంగా దాడులకు దిగుతున్నారు. పోలీసులు సైతం అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతుండడంతో బాధితులను మరింత నిస్సహాయులను చేస్తున్నారు. తాజాగా చెన్నేకొత్తపల్లి మండలంలో జరిగిన సంఘటన ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మండలకేంద్రంలోని కార్యాలయంలో గురువారం ఓ మండల స్థాయి ఉపాధిహామీ అధికారిపై బూతులు తిడుతూ దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలానికి చెందిన రెండు గ్రామాలకి చెందిన ఇద్దరు క్షేత్ర సహాయకులు మస్టర్లలో సంతకాలకోసం ఆ ఉపాధిహామీ అధికారి వద్దకు వెళ్లి మాట్లాడుతున్న నేపథ్యంలో మాటా మాటా అనుకుని వాగ్వాదం పెరిగి దాడికిపాల్పడినట్లుగా సమాచారం తెలుస్తోంది. చెయ్యని పనులకు దస్త్రాలలో సంతకాలు చెయ్యనందుకేనా...? ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు, పేదకూలీలకు ఉపాధి పనులు నిర్వహించేందుకు నూతనంగా నియమించబడిన క్షేత్ర సహాయకులకు ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. ఉపాధి కూలీలకు ఉపాధి పనులు చూపించి వారి పనికి తగ్గ బిల్లులు మంజూరు చేయించే బాధ్యత క్షేత్ర సహాయకులది.అయితే ఉపాధి పనులు చేయకున్నప్పటికీ దాదాపు 100కు పైగా మస్టర్లను తీసుకువచ్చి గురువారం మండల ఉపాధి అధికారి వద్ద సంతకాలు చేయమని రెండు గ్రామాలకు చెందిన ఇద్దరు క్షేత్ర సహాయకులు కోరినట్లు... మండల ఉపాధి అధికారి చెయ్యను అనడంతో మాటా...మాట పెరిగి దాడికి దారి తీసినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఘటనపై మండల ఉపాధి అధికారిని సంప్రదించగా వాగ్వాదం జరిగిన మాట వాస్తవమేనని దాడి చేయలేదని దాటవేశారు. ఈ సంఘటనపై మండల అభివృద్ధి అధికారిని ఫోన్లో వివరణ కోసం సంప్రదించగా అటువంటిదేమీ జరగలేదని కొట్టిపారేశారు. నోటీసులు ఇచ్చినందుకేనా ఉపాధి అధికారి పై దాడి...? చెన్నేకొత్తపల్లి మండలంలోని అన్ని పంచాయతీల క్షేత్ర సహాయకులకు టెక్నికల్ సిబ్బందికి బుధవారం రోజు మండల కేంద్రంలోని కార్యాలయంలో ఉన్నతాధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గైర్హాజరైన టెక్నికల్ సిబ్బందికి క్షేత్ర సహాయకులకు నోటీసులు ఇవ్వాల్సిందిగా మండల అభివృద్ధి అధికారి ఆదేశాలు జారీ చేయడంతో మండల ఉపాధి అధికారి సమావేశానికి హాజరుకాని ఆ రెండు గ్రామాలకు చెందిన క్షేత్ర సహాయకులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని ఆ నోటీసులు జారీ చేసినందుకే ఉపాధి అధికారిపై ఆ ఇద్దరు క్షేత్ర సహాయకులు కోపంతో రగిలిపోయి దాడికి పాల్పడినట్టు ఉపాధి సిబ్బంది చెవులు కొరుక్కుంటున్నట్లు సమాచారం తెలుస్తోంది. జరిగిన ఈ సంఘటనపై మండల అభివృద్ధి అధికారి మాట దాటివేయడమే కాకుండా ఫిబ్రవరి నెల చివరిలో తన రిటైర్మెంట్ ఉందని అనవసరంగా చెడ్డపేరు ఎందుకని ఉపాధి అధికారి సిబ్బంది పై దాడి ఘటన కు సంబంధించి ఫిర్యాదులు గాని ఉన్నతాధికారులకు సమాచారం తెలుపకుండా మిన్న కున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## రామదాసు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన కన్వీనర్



నివాళులర్పిస్తున్న కన్వీనర్ దృశ్యం

బ్రహ్మ సముద్రం.ఫిబ్రవరి.7. ప్రభాతవార్త

మండలం పరిధిలోనీ వేపులపర్తి పంచాయితీ గోవిందయ్య దొడ్డి గ్రామానికి చెందిన మాజీ వైస్ ప్రెసిడెంట్ రామదాసు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు గోవిందయ్య దొడ్డి గ్రామానికి చేరుకుని టీడీపీ కార్యకర్త రామదాసు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి టీడీపీ ఎళ్ళ వేళలా కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌సిపి నూతన మండల కన్వీనర్‌గా పాలబండ్ల చంద్రశేఖర్

బ్రహ్మసముద్రం.ఫిబ్రవరి 7. ప్రభాతవార్త



నూతన వైసీపీ మండల కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్

మండల పరిధిలోని పాల వెంకటాపురం గ్రామానికి చెందిన పాలబండ్ల చంద్రశేఖర్ ను వై యస్.అర్ సిపి అధిష్టానం మండల కన్వీనర్ గా నియమించడం జరిగింది .ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అధిష్టానం వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త తలారి రంగయ్య కు వై యస్ ఆర్ సిపి కన్వీనర్ గా నన్ను ఇన్నుకొన్నందుకు మండల వై యస్ ఆర్ సి పి నాయకులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియచేశారు నాపై నమ్మకం ఉంచి పార్టీ అధిష్టానం నన్ను మండల కన్వీనర్ గా ఎన్నుకున్నందుకు కార్యకర్తలకు పార్టీకి అండగా ఉంటూ పార్టీ కార్యకలాపాలు అందరి సమన్వయంతో పార్టీ సూచనల మేరకు వైసీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## ఈనెల 11వ తేదీన సాధారణ సర్వసభ్య సమావేశం

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 11వ తేదీ మంగళవారం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నందకిషోర్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు సాధారణ సర్వసభ్య సమావేశం కు ప్రాదేశిక సభ్యులు గౌరవ సభ్యులు అన్ని శాఖల అధికారులు హాజరై సర్వసభ్య సమావేశం విజయవంతం చేయవలసిందిగా తెలిపారు

## 12లోపు కాపు,బిసి కార్పొరేషన్ రుణాలకు తుది గడువు

అమరాపురం జనవరి 7 ప్రభాతవార్త

మండలంలో అర్హత కలిగిన బిసి మరియు కాపుకార్పరేషన్ రుణాలకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి వ్యక్తిగత ఎంప్లాయిమెంట్ పథకం కింద రుణాలను అందించడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. ఈనెల12వరకు కాపు కార్పొరేషన్ రుణాలు,బిసి కార్పొరేషన్ రుణాలు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

## వైభవంగా శ్రీ భద్రావతి భావనా రుషీంద్రుల కళ్యాణం వేడుకలు



ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పట్టణంలోని మార్కొండేయ స్వామి ఆలయంలో శ్రీభద్రావతి భావనా రుషీంద్రుల 59వ కల్యాణోత్సవాన్ని పద్మశాలీయ బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అర్చకులు అంగరంగవైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారిని పట్టువస్త్రాలు, వివివరకాల పూలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం అభిషేకాలు, వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన భద్రావతి భావనా రుషీంద్రుల కల్యాణోత్సవాన్ని అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య కమనీయంగా నిర్వహించారు ఈ కల్యాణోత్సవానికి ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ కె.హరీష్ బాబులు హాజరై స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేయించారు. ముందుగా మార్కొండేయ స్వామికి ప్రత్యేకపూజలు చేయించారు. అనంతరం వారికి పట్టుశాలువాలతో సత్కరించారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సాయంత్రం ఉత్సవ మూర్తుల విగ్రహాలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. శనివారం



వసంతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పద్మశాలీయ బహుత్తమ సంఘం అధ్యక్షుడు పుత్తారుద్రయ్య,ఉపాధ్యక్షుడు జింకా నాగభూషణలు తెలిపారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పుత్తారుద్రయ్య, ఉపాధ్యక్షులు జింకా నాగభూషణ, ప్రధానకార్యదర్శి మెటికల బాలకుళ్లాయప్ప, కోశాదికారి వడకల భాస్కర్, సహాయ కార్యదర్శులు పోలంకి వెంకటరామయక్య, పోలంకిలక్ష్మీ నారాయణ, రెడ్డెప్ప బుదారపు శ్రీనివాసులు, గుర్రం లక్ష్మీనారాయణ, గుర్రం గంగాధర్, ఊట్ల నరేంద్ర, జింకాగోవిందు, మారా పురుసక్షత్తం, సేపూరి ప్రకాశ్, జానపాటి మోహన్, కనమాగటి చంద్రశేఖర్, యాదవం రాము, నల్లగుండ్ల మార్కొండేయ, ఆర్వేటి ధనుంజయ పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీకోడిరంగనాథస్వామి ఉత్సవాలు

-ఆదివారం బ్రహ్మరథోత్సవం



శ్రీకోడిరంగనాథస్వామి దేవాలయం

లేపాక్షి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండలంలోని సిరివారం గ్రామంలో వెలసిన శ్రీకోడిరంగనాథస్వామి ఆలయం 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7 గంటలకు కలశస్థాపన, అభిషేకార్చనలు, హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా మంగళహారతి అనంతరం ప్రసాద వినియోగం నిర్వహిస్తామన్నారు. 2 గంటలకు గ్రామ మహిళల ఉపవాసదీక్షతో దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు శ్రీవారి కళ్యాణోత్సవం అనంతరం ప్రాకారోత్సవ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఆదివారం ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలతో పాటు హోమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు శ్రీసత్యనారాయణస్వామి పూజ నిర్వహిస్తామని రాత్రికి పూల పల్లకి ఉత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్యనిర్వాహకులు తెలిపారు.

## వెలుగు యానిమేటర్లకు 5 నెలల వేతనాలు మంజూరు

లేపాక్షి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలంలోని వెలుగు సంఘాల్లో పనిచేస్తున్న యానిమేటర్లకు 5 నెలల వేతనం ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ వేతన మొత్తాన్ని ఆయా యానిమేటర్ల పరిధిలోని గ్రామాఖ్య సంఘాలకు జమ అయినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. 2024 జూలై మాసం నుండి నవంబర్ వరకు 5 నెలల వేతనం మంజూరు అయింది. సంబంధిత సమైక్య సంఘం విఒలు యానిమేటర్లకు గ్రామాఖ్య సంఘం తీర్మానం చేసి యానిమేటర్లకు జీతాలు ఇవ్వాలని సంబంధిత అధికారులు తెలిపారు.

## ఈనెల 10న మడకశిర తహశీల్దార్ కార్యాలయంలో పిజిఆర్ఎస్

-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి (కల్చరల్), ఫిబ్రవరి 07, ప్రభాతవార్త

ఈనెల 10వ తేదీన సోమవారం మడకశిర పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయము నందు జిల్లా స్థాయి తరహాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, (పిజిఆర్ఎస్)) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని మడకశిర కార్యాలయం నందు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే అదే రోజు పుట్టపర్తి, కదిరి, ధర్మవరం, ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని పై ప్రకటనలో తెలిపారు.

## అంగనవాడి పోస్టులకు ఇంటర్వ్యూలు

- జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి సుధావరలక్ష్మి

పుట్టపర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జివ్వాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలో ఖాళీగా ఉన్న 10 అంగనవాడి కార్యకర్తలు, 6 మినీ అంగన్వాడీ కార్యకర్తలు, 64 సహాయకుల పోస్టులకు అర్హులైన అభ్యర్థులకు ఆయా డివిజన్ కేంద్రాలలో ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని, కావున అర్హులైన అభ్యర్థులందరూ హాజరు కావాలని జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి సుధా వరలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ అంగనవాడి కేంద్రాలలో ఖాళీగా ఉన్న అంగనవాడి కార్యకర్త, మినీ అంగన్వాడి కార్యకర్త, మరియు ఇంటర్వ్యూలుగా ఉన్న ఉద్యోగముల కొరకు నియమాకపు నోటిఫికేషన్ విడుదల చేయడం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. 11న సిడిపి ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న పోస్టులకు 309 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని, వివిధ కారణాల వలన 116 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. 193 అభ్యర్థులకు ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆయా రెవెన్యూ డివిజనల్ ప్రధాన కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడుతుందన్నారు. మహిళా అభ్యర్థులందరూ ఇంటర్వ్యూలు హాజరుకావాలన్నారు.

## సబ్సిడి రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

అగళి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మేదర, కుమ్మరి, శాలివాహన కులస్తులు 3 నుంచి ఐదు మంది గ్రూపుగా ఏర్పడి హెచ్‌టిటిపిఎస్/ఎపి ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్‌లో సబ్సిడి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఓ యాదవేంద్ర తెలిపారు. ఈ అవకాశాన్ని ఆయా సామాజిక వర్గాల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుంతకల్లు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పట్టణ శివారులోని దోనిముక్కల ప్రాంతంలో భూ కబ్జాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం 14వవార్డు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్ 3 సర్వేనెంబర్ 778/2లో కొంతమంది ప్లాట్లను కబ్జా చేశారని ఆరోపించారు. 40 అడుగుల రోడ్డును విభజించి ప్లాట్లు వేయడంతో ఇరుకు రోడ్డుగా మారిందన్నారు. ఈ విషయాలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు తహశీల్దార్ రమాదేవి, ఆర్డీఓ శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ రాధాకు వినతిపత్రాలను అందచేయడం జరిగిందని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో బూత్ ఇన్‌చార్జ్‌లు సలీం, మాచర్ల యశ్వంత్, బండారు ప్రవీణ్‌కుమార్, వినోద్‌లు వున్నారు.

## పట్టుకున్న బియ్యం వదిలేసిన ఘటనపై ఎస్పీ సీరియస్

- డీఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరైన ఎస్ఐ, సిబ్బంది

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

పోలీసులు రాయితీ బియ్యం పట్టుకొని వదిలేసిన ఘటనపై జిల్లా సీరియస్ అయినట్లు తెలిసింది. పోలీసులు కొందరు రాయితీ బియ్యం వ్యాపారులతో మిలాఖతై బియ్యం అక్రమ రవాణాకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారన్న ఆరోపణలకు అద్దం పట్టేలా గురువారం తెల్లవారుజామున ఉరవకొండలో జరిగిన ఘటనను వివరిస్తూ శుక్రవారం పత్రికల్లో వచ్చిన వార్తలపై ఆయన తీవ్రంగా స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే శుక్రవారం గుంతకల్లులోని డీఎస్పీ కార్యాలయంలో జరిగిన విచారణకు ఎస్ఐ జనార్ధననాయుడుతోపాటు హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుళ్లు ఓబులేసునాయక్, తిప్పేస్వామి, హోంగార్డు నాగేంద్ర హాజరై ఘటనపై రాతమూలకంగా వివరణ ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అయితే తాము పట్టుకున్నది రాయితీ బియ్యమే కాదని ఎవరి ఒత్తిడులతో వాటిని వదిలేయలేదని అవి రైతులు మిల్లుకు తరలించే బియ్యమని రైతులు ఆధారాలు చూపడటంతోనే వదిలేసినట్లు స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు సమాచారం. కొందరు పోలీసు అధికారులు సైతం తమ వారిని కాపాడుకోవడానికి విశ్వప్రయత్నాలు చేసి విచారణను తూతూమంత్రంగా ముగించినట్లు తెలుస్తోంది.

## వడల చంద్ర తండ్రి పార్థివదేహానికి నివాళులు అర్పించిన గోరంట్ల బిజెపి నేతలు



నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

గోరంట్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

బిజెపి నాయకులు గోరంట్ల వడల చంద్రశేఖర్‌రెడ్డి తండ్రి నరసింహారెడ్డి శుక్రవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. గోరంట్ల భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు శంకర్‌రెడ్డి, ముంతాజ్, లక్ష్మీనరసప్ప, శంకరప్ప, గాండ్ల జె.కె జగన్‌మోహన్‌లు వడల చంద్రశేఖర్‌రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## మూడో సారి వైసీపీ మండల కన్వీనర్‌గా లక్ష్మికాంతరెడ్డి

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:



మండల కన్వీనర్ లక్ష్మికాంతరెడ్డి ఫైల్‌ఫోటో

గుమ్మఘట్ట వైయస్ఆర్‌సిపి పార్టీ మండల కన్వీనర్‌గా మూడో సారి ఎన్నికైన లక్ష్మీకాంతరెడ్డిని జిల్లా నాయకులు నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికైన లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ నన్ను రెండోసారి మండల కన్వీనర్‌గా ఎన్నిక చేసినందుకు వైయస్ఆర్‌సిపి జిల్లా పెద్దలకు, నియోజకవర్గం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మీయతకు మారుపేరుగా, నిరంతరం ప్రజల్లోనే ఉంటూ వైయస్ఆర్‌సిపి పార్టీ కార్యకర్తలకు, అండ దండగా నేనున్నానంటూ ప్రజలకు భరోసా కల్పిసూనత తోడుగా ఉంటూ మరొకసారి ఎన్నుకున్నందుకు మండల వైసీపీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష్మికాంతరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బిటిపి గోవిందు.

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 07 ప్రభాతవార్త:

రాష్ట్ర వైయస్ఆర్ పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి మరియు నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డిలు ఇరువురు గుమ్మట్ట మండల కన్వీనర్‌గా మూడోసారి ముచ్చటగా ఎన్నికైన గౌని లక్ష్మీకాంతరెడ్డికి వైయస్ఆర్‌సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి గోవిందు శుక్రవారం ఓ ప్రకటన ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఐదు మండలాల కన్వీనరనల్లకు మరియు టౌన్ కన్వీనర్‌కు అందరికి పేరు పేరునా ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో వైయస్ఆర్‌సిపి పార్టీని భలోపేతం చేస్తూ రాబోయే కాలంలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవడానికి అందరూ కృషి చేయాలని ఆయన తెలిపారు.

## కళాక్షేత్రానికి స్థలం మంజూరు చేయాలి



డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుంతకల్లు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

కళాక్షేత్రానికి స్థలం మంజూరు చేయాలని కోరుతూ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కళాకారులను దృష్టిలో వుంచుకుని ప్రభుత్వం స్థలం కేటాయించాలని కోరారు. ధర్నాకు సిపిఐ నాయకులు మద్దతు ప్రకటించారు. అనంతరం డిప్యూటి తహశీల్దార్ నారాయణస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుళ్లాయిస్వామి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పుల్లయ్య, ప్రసాద్, సిపిఐ నాయకులు వీరభద్రస్వామి, రాముడాయల్, గోపీనాథ్, రామాంజనేయులుయాదవ్, పాల్గొన్నారు.

## సహకరించిన వైకాపా శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన హుస్సేన్‌పీరా

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



హుస్సేన్‌పీరా

ప్రతిపక్షంలో వున్నప్పటి నుండి ఇప్పటి దాకా దాదాపు 13 సంవత్సరాల పాటు వైకాపా పట్టణ కన్వీనర్‌గా తనకు అవకాశం కల్పించిన పార్టీ అధినేత మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి, వైకాపా శ్రేణులకు మాజీ సర్పంచు, మాజీ పట్టణ కన్వీనర్ హుస్సేన్‌పీరా కృతజ్ఞతలు తెలియచేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు తనకు మాజీ సర్పంచుగా, పార్టీ పట్టణ కన్వీనర్‌గా సహకరించిన పార్టీ కార్యకర్తలు, అభిమానాలు, తన శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారన్నారు. భవిష్యత్తులో పార్టీ అభ్యున్నతికి, బలోపేతానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## రూపానాయక్ తండాను సందర్శించిన స్పెయిన్ దేశస్థులు

-ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు, గిరిజన సంప్రదాయాలపై ఆరా



రూపానాయక్ తండాలో స్పెయిన్ దేశస్థులు

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



ఆరాధ్య దైవాలుగా కొలిచేవారి చిత్రపటాలను ఊరేగిస్తున్న దృశ్యం

వజ్రకరూరు మండల పరిధిలోని రూపానాయక్ తండా గ్రామాన్ని స్పెయిన్ దేశస్థులు సందర్శించారు. ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ కృష్ణవేణి, ఏటీఎల్ వరకుమార్ ఆధ్వర్యంలో వారు గ్రామాన్ని సందర్శించగా బంజారా జతీయ నేత ఎస్.కె.కేశవ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్థులు మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామంలో కలియ తిరిగిన స్పెయిన్ దేశస్థులు గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచార వ్యవహారాలను అడిగి తెలుసుకొని సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు చేసిన నృత్యాలను, పురుషులు డాలు, తల్వార్‌తో చేసిన విన్యాసాలను తిలకించారు. తండా వ్యవస్థాపకులు రూపానాయక్‌కు మాఘమాసం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంగరేయర్ నాయక్ ఎస్.కె.సుబ్రమణ్యం నాయక్, డావో ఉమాపతి నాయక్, కార్బారీ ఉదా నాయక్, టాక్రియా నాయక్ బంజారాలు అతి ముఖ్యంగా జరుపుకునే హోలీ పండుగ, తీజ్ యొక్క విశిష్టతను, ఆర్డీటీ పాఠశాల ద్వారా అందుతున్న విద్యను స్పెయిన్ దేశస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లింగా నాయక్, రమావత్ రామచంద్రనాయక్, కె.సక్రియా నాయక్, సత్యభామ నాయక్, కె.నిర్మలబాయి, మాజీ సర్పంచ్ ఎం.రామక్కబాయి, సిడిసి అధ్యక్షులు పి.వల్యానాయక్, డాక్య నాయక్, గోవిందునాయక్, దేవులా నాయక్, ఎస్.ఎర్రిస్వామి నాయక్, డి.గోపాల్‌నాయక్, రమావత్ తొలిచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**చిత్రపటాల ఊరేగింపు :** బంజారాల జీవితాల్లో వెలుగులు నింపి సన్మార్గంలో నడిపించి ఆరాధ్య దైవాలుగా కొలవబడుతున్న రూపా సంగ్, భంగి హేమసంగ్, కసనా సంగ్ చిత్రపటాలను గ్రామస్థులు గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. అనంతరం చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్ల ఆవిష్కరణ

- జయప్రదం చేయాలన్న ఈఓఆర్డీ సతీష్‌కుమార్, డాక్టర్ వినిత,



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

ఈనెల 10వ తేదీన జరిగే జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఈఓఆర్డీ సతీష్‌కుమార్, ఉరవకొండ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి పీపీ యూనిట్ వైద్యురాలు డాక్టర్ వినిత పిలుపునిచ్చారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వారు ఆరోగ్య సిబ్బందితో కలిసి నులిపురుగుల నివారణ దినోత్సవం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసులోపు పిల్లలందరికీ నులి పురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు వేస్తారని 10వ తేదీన పిల్లలందరూ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు తప్పక హాజరై మాత్రలు తీసుకోవాలన్నారు. ఎవరైనా ఆరోజు రాకపోతే 17వ తేదీన మాప్ ఆఫ్ రౌండు వేస్తారని అప్పుడు వేయించుకోవాలన్నారు. పిల్లలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వారికి ఒకసారి గోళ్లను కత్తిరించుకోవాలని, చేతుల శుభ్రత పాటించాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాకెట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, ముకుందర్, మోతిలాల్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటి స్పెల్ ఒకేషనల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి

జనరల్ విద్యార్థులకు సోమవారం నుంచి ప్రాక్టికల్స్ ప్రారంభం

కొత్తచెరువు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా ఐదో తేదీ నుంచి 20వ తేదీ వరకు జరగనున్న ప్రాక్టికల్ పరీక్షల్లో భాగంగా మొదటి స్పెల్ లో ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయని డి ఐఈఓ రఘునాథ్ రెడ్డి తెలిపారు శుక్రవారం జరిగిన ప్రాక్టికల్ పరీక్షల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు ఉదయం నిర్వహించిన పరీక్షకు597 మందికి గాను 550 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు 47 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు అలాగే మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులకు 482 మంది విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉండగా 472 మంది విద్యార్థులు పరీక్ష హాజరయ్యారు 10 మంది విద్యార్థులు గైరహాజరయ్యారనీ ఆయన తెలిపారు జనరల్ విద్యార్థులకు సోమవారం నుంచి ప్రాక్టికల్స్ ప్రారంభం .. జనరల్ విద్యార్థులకు సోమవారం నుంచి సెకండ్ స్పెల్ ప్రాక్టికల్స్ కి సంబంధించి జిల్లా పరీక్షల స్పెషల్ ఆఫీసర్స్ , జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు తో శ్రీ సత్యసాయి జూనియర్ కళాశాలలో ఓరెంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని డిఐఈ ఓ తెలిపారు ఈ ప్రోగ్రాంలో ప్రాక్టికల్ పరీక్షలపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## 10వవార్డులో మౌళిక వసతులు కల్పించాలి

గుత్తి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని 10వవార్డు పరిధిలోని బండగేరిలో ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలని ఆ వార్డు ఇన్‌చార్జ్, వాల్మీకి సంఘం మండల కన్వీనర్ పిన్నేపల్లి కృష్ణయ్య డిమాండ్ చేశారు. వీధిలైట్లు, డ్రైనేజీ నీటి సరఫరా, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయన శుక్రవారం కమీషనర్ జబ్బార్‌మియాకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో లాల్‌శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



కమీషనర్‌కు వినతి పత్రం అందచేస్తున్న దృశ్యం

